# పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రం ,జులై 2020

## తెలుగు (ప్రథమ భాష)01T&02T

**సమయం :3 గం ,15 ని॥ లు** **గరిష్ఠమార్కులు :100**

## విభాగం-I (అవగాహన –ప్రతిస్పందన) 32 మార్కులు

**1. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 8 మార్కులు**

ఆ-యేమీ?యొకరాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా?యే హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే
మా యాజ్ఞన్ గమనింప వో ?జయమదోన్మాదంబునన్ రేగి,నీ
యాయు స్సూత్రములీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్యమోర్వన్మమీ?

అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను లెస్సగాక, యో
మునివర నీవు శిష్యగణము గొని చయ్యనరమ్ము విశ్వనా
థుని కృప పేర్మి నెందరతిథుల్ చనుదెంచిన గామధేనువుం
బనిగోనునట్లుపెట్టుదునపారములైన యభీప్సితాన్న ముల్

**2 .క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి భావాన్ని రాయండి. 8 మార్కులు**

నీరము తప్తలోహమున ------------------------------------
-----------------------------------------------------------
----------------------------------------------------------
-----------------------------------------------గొల్చువారికిన్

తనచూపంబుధి ------------------------------------------
----------------------------------------------------------
----------------------------------------------------------
**----------------------------------------------**లంఘించుచోన్!

**3 .క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి. 8 మార్కులు.**

అ. శ్రీరాముడిని తోడ్కొని రావల్సిందిగా కైకేయి సుమంత్రుడిని ఆజ్ఞాపించింది.

ఆ. తనకు రాజ్యమైన వనవాసమైన సమానమేనని ప్రకటించాడు రాముడు.

ఇ. శ్రీరామపట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

ఈ. దశరథుడుశ్రీరామ పట్టాభిషేకవార్తను తెలుపడానికి కైకేయి వద్దకు వచ్చాడు.

**4. క్రింది పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగు జవాబులీయండి. 8 మార్కులు.**

శ్రీకృష్ణ దేవరాయలు 16 వ శతాబ్దం వాడు.సాహిత్యం పై ప్రత్యేక అభిమానం కలవాడు.భువనవిజయమనే సభామంటపంలో సాహిత్య గోష్ఠి నిర్వహించేవాడు. అనేక కవిపండితులను పోషించేవాడు.ఆయన ఆస్థానంలో ఎనిమిదిమంది ప్రసిద్ధ కవులను అష్ట దిగ్గజాలని పిలిచేవారు.అందులో అల్లసాని పెద్దన అగ్రగణ్యుడు.వారిలో తెనాలి రామకృష్ణుడు వికటకవిగా పేరుపొందాడు.రాయలు రాజు మాత్రమే కాదు కవి కూడా."దేశ భాషలందు తెలుగు లెస్స" అని చాటాడు.ఆయన కాలం తెలుగు భాషకు స్వర్ణ యుగమై భాసిల్లింది.

అ. శ్రీకృష్ణదేవరాయల సభామంటపానికి ఏమని పేరు?

ఆ .రాయల ఆస్థానంలోని కవులను ఏమని పిలిచే వారు?

ఇ. వికటకవిగా ప్రసిద్ధి పొందిన కవి ఎవరు?

ఉ. దేశభాషలందు తెలుగులెస్స అని చాటినదెవరు?

# విభాగం-II (వ్యక్తీకరణ-సృజనాత్మకత ) 36 మార్కులు

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3*4=12 మార్కులు**

5. వెన్నెల పాఠ్యభాగ రచయితను గూర్చి రాయండి.

6. పీఠిక ప్రక్రియను వివరించండి.

7. హనుమంతుని పాత్రస్వభావాన్ని రాయండి.

**క్రింది ప్రశ్నలకు పది పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3*8 =24 మార్కులు**

8. "పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికిపుట్టిళ్ళు"దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి. (లేదా)
మానవ ప్రస్థానంలో కళ కవిత విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా దీనినెలా సమర్థిస్తావు.

**9**. సీతాపహరణ వృత్తాంతాన్ని వివరించండి. (లేదా )
శ్రీరాముడు శివధనుస్సును విరిచిన విధానాన్ని వర్ణించండి

**10**. కరోనా నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి. (లేదా)
దానగుణం విశిష్టతను గూర్చితెలుపుతూ కరపత్రం తయారు చేయండి.

# విభాగం-III (భాషాంశాలు) 32 మార్కులు

**క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**11** . శ్రీమంత్ చొక్కా మల్లెపువ్వులా తెల్లగా వుంది. ఇందలి అలంకారం గుర్తించి,లక్షణం రాయండి . 2 మా

12 . ఆ కంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా గణ విభజన చేసి , ఏ పద్య పాదమో గుర్తించండి. 2.మా

13 . అమరావతి కళలకు “కాణాచి”గీత గీసిన పదానికి అర్థము తెలపండి. 1 మా

“దొంగ నాసామానులు పట్టుకొని ఉడాయించాడు గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి. 1 మా

పారిపోవు ఎత్తుకుపోవు. తస్కరించు ప్రయత్నించు

14.కలువలు జలజాతములు.ఆకుముదాలకు ఆప్తుడు చంద్రుడు .వెన్నెలకు ఇందీవరాలు వికసించుకుంటాయి.

వాక్యాల్లోని పర్యాయపదాలను గుర్తించి రాయండి.

1 మా

“ఖగము లు ఆకాశ ములో ఎగురుచుండును. సమానార్థక పదాలు రాయండి. 1 మా

15. కరోనా కారణంగా ప్రజలందరిని గృహము ల్లోనే ఉండమని ప్రభుత్వం సూచించింది.

కరోనా నియంత్రణకు ప్రభుత్వం చేస్తున్న యత్నము కొనియాడదగింది .గీత గీసిన పదాలకు వికృతిని రాయండి. 2 మా

16 . పేదలకు దానధర్మాలు చేస్తే పున్నెము వస్తుంది,గౌరవము పెరుగుతుంది.గీత గీసిన పదాలకు ప్రకృతులను

గుర్తిచండి. 2 మా

పుణ్యం పున్నెము , గరువము గారవము

17. ఇరవయ్యో శతాబ్దము ను స్త్రీల శతాబ్దముగా చెప్పవచ్చు. గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి. 1 మా

18 . చింత + ఆకు పదాలను కలిపి రాయండి . 1 మా

19 . దేశాల లో కరోనా విలయతాండవం చేస్తుంది.గీత గీసిన పదానికి సంధి పేరు తెలపండి.1 మా

20 . చంపకవతిపట్టణము లో చుడాకర్ణుడనే సన్యాసి కలడు. గీతగీసిన పదానికి సమాసము గుర్తించండి. 1 మా

21 . పేదల ఆకలిదప్పికలు తీర్చడం ప్రభుత్వాల బాధ్యత.గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి. 1 మా

22 . ద్విగు సమాసమునకు ఉదాహరణ గుర్తించండి. 1 మా

తల్లిదండ్రులు రామబాణము పంచపాండవులు త్రినేత్రుడు

23 . శ్రద్ధాసక్తులు ఉంటేనే విద్యార్జన సులభమౌతుంది. జాతీయాన్ని గుర్తించి, అర్థాన్ని రాయండి . 2 మా

24 . “శ్రీరామరక్ష”జాతీయానికి సొంతవాక్యాన్ని రాయండి. 2 మా

25. ‘‘గ్రామోద్ధరణ’’ అర్థమును గుర్తించండి . 2 మా

26 .లోభము మొహమును పుట్టించును. ఆధునిక వచనమును గుర్తించండి.. 1 మా

లోభము మోహమును పుట్టిస్తుంది.

లోభం మొహాన్ని పుట్టించును.

లోభం మొహాన్ని పుట్టిస్తుంది.

లోభము వల్ల మోహము పుడుతుంది.

27. ఎండలు విపరీతంగా కాస్తున్నాయి. వ్యతిరేకార్థక వాక్యాన్ని రాయండి. 1 మా

28 . వర్షాలు పడక పంటలు పండలేదు . వ్యతిరేకార్థక క్రియను గుర్తించండి . 1 మా

29 . రమేష్ భారతాన్ని చదివాడు. కర్మణి వాక్యంలోనికి మార్చండి. 1 మా

30 . కరోనా వేళ ప్రభుత్వాలచేత కఠిన నిర్ణయాలు తీసుకోబడ్డాయి. కర్మణి వాక్యంలో విభక్తి ని గుర్తించండి. 1 మా

31 . రైలు వచ్చింది కాని చుట్టాలు రాలేదు. ఏ రకమైన వాక్యమో గుర్తించండి. 1 మా

32 .కమల గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు తెచ్చింది. 1 మా

క్త్వార్థకం శత్రర్థకం అప్యర్థకం చేదర్థకం

33 .లాక్డౌను ను ఎప్పుడు ఎత్తివేస్తారో? ఏ రకమైన వాక్యమో గుర్తించండి 1 మా

నిశ్చయార్థక వాక్యం ప్రార్థనార్థక వాక్యం సందేహార్థకవాక్యం ప్రశ్నార్థక వాక్యం.